NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2016

# TELUGU SECOND ADDITIONAL LANGUAGE: PAPER II

Time: 2 hours 100 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 7 pages. Please check that your question paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer all the questions.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2016 

## SECTION A

## మొదటి భాగము

1. వ్యాసం – **COMPOSITION**

ఈ క్రింద ఇచ్చిన వాటిలో మీకు నచ్చిన దానిని ఎన్నుకొని దాదాపు 100–150 పదములు ఉండేట్లు వ్రాయండి.

1.1 "నేను ప్రొద్దున్న లేచెదను. నా పనులన్నియు తొందరగ చేయుదును. బడి గంట కొట్టకముందే బడికి పోవుదును."
ఇప్పుడు మీ బడి గంట కొట్టిన తరువాత, నీవు మరియు వేరందరు పిల్లలు బడిలో ఏమేమి చేస్తారో వ్రాయండి.

లేక **OR**

1.2 "మన ఊరిలోఆవును నీవు చూచుచునే ఉందువు.
మనకు ఆవు చాల పవిత్రమైన జంతువు."
ఇప్పుడు ఆవు జంతువుపై ఒక వ్యాసం వ్రాయండి.

లేక **OR**

1.3 "పూవులు పూవులు రంగుల పూవులు
పూలతోటలో పూచిన పూవులు"
"పూవులు" పై ఒక వ్యాసం వ్రాయండి.

**30 marks**

IEB Copyright © 2016

## SECTION B

**రెండవ భాగము – TRANSACTIONAL**

ప్రకటనలు/పత్రికలు/పోస్టర్లు

2. ఈ క్రింద ఇచ్చిన నాలుగు (4) చిన్న నిర్వహించిన మూలము నుంచి మీరు ఏదైన మూడు (3) మూలములపై వ్రాయాలి.

2.1 మీరు కేప్ టౌన్ లో ఉన్న తాతగారుని మీ పుట్టిన రోజు పండుగకు ఆహ్వానిస్తూ ముఖ్యమైన విషయాలను పోష్టుకార్డుపై వ్రాసి ఆహ్వానం పంపాలి. (10)

2.2 సాగర్ లో వున్న మీ అమ్మమ్మగారి ఇంటి ప్రక్క ఒక బాలిక తెలుగు నేర్చుకుంటుంది. నీకు కూడ తెలుగు నేర్చుకోవాలని కోరిక కలిగింది. ఈ తెలుగు భాష నేర్చుకోవటానికి కావలసిన పుస్తకముల పట్టిక మీ నాన్నగారికి వ్రాయండి. (10)

2.3 ఈ క్రింద ఇచ్చిన ఎస్. ఎమ్. ఎస్. ని, తిరిగి సరియైన అర్థం వచ్చేటట్లు వ్రాయండి.
"ధన్యవాదములు - మీరందరూ ఎల వున్నారు - మిమ్మల్ని - నేను క్షేమం – రేపు మా ఇంటికిరండి. ఈ రోజే వచ్చాను - నమస్కారం - అమెరిక నుండి - చూడాలని ఉంది" (10)

2.4 మీ ఊరునుండి మీ అమ్మ, నాన్న వస్తున్నారు. మీ వదిన నిన్ను అంగడి నుండి కొని తెమ్మని చెప్పిన పది వంట వస్తువులను పట్టికగా వ్రాయండి. (10)

**30 marks**

IEB Copyright © 2016 

**SECTION C**

మూడవ భాగము

3. ఈ క్రింద ఇచ్చిన "అరటిచెట్టు" ని చదివి దానిని 1/3 వంతుకు తగ్గించి వ్రాయండి.

## అరటిచెట్టు

మన దొడ్లలో పెరుగు చెట్లలో అరటి చెట్టు ఒకటి. అరటిదుంపను తెచ్చి పాతిపెట్టుదురు. అది పిలకపేయును. కొన్ని నెలలకు పెద్దచెట్టు అగును. అరటిచెట్టు దుంపజాతి లోనిది. దీనికి నీరు ఎక్కువకావలెను. దీనిని నూతిదగ్గఱగా నాటుదురు. నూతిదగ్గఱ పోసిన నీరంతయు చెట్టులోనికి పోవును. అరటిఆకులు పొడవుగను, వెడల్పుగను ఉండును. వానిలో భోజనము చేయుదురు.

అరటిచెట్లు రెండు రకములు. కొన్ని పండ్లచెట్లు, కొన్ని కాయలచెట్లు. అరటిపండ్లు, కాయలు గెలలుగా ఉండును. ఒక్కొక్క గెలకు నూఱు మొదలు రెండువందల వఱకు పండ్లు, కాయలు ఉండును.

అరటికాయలు కూర వండుదురు. అరటి పూవును కూడ కూర వండుదురు. అరటిపండ్లలో అమృతపాణి, చక్కెరకేళి, కర్పూర చక్కెరకేళి ముఖ్యమైనవి.

అరటిస్తంభములు పెండ్లి పందిరికి అలంకారముగ కట్టుదురు. అవి చూచుటకుచాల అందముగ ఉండును. అరటి స్తంభము ఒలిచిచూచినచో దానిలో తెల్లని, మెత్తని దూట ఉండును. ఆ దూటనుకూడ కూరగా వండుదురు. అరటినారకూడ ఉపయోగపడును.

అరటిచెట్టు మనకు ఎన్ని విధముల ఉపయోగ పడుచున్నది?

[తెలుగు వాచకము - ఆరవ తరగతి]

**20 marks**

IEB Copyright © 2016

## SECTION D

నాల్గవ భాగము

4. "వినాయక చవితి" పాఠమును చదివి దాని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

# వినాయక చవితి

మనకు ప్రతి సంవత్సరము వచ్చు పండుగలలో చవితి పండుగ ఒకటి. ఇది వినాయకునిపేర జరుగును. కాబట్టి దీనిని "వినాయక చతుర్థి" అందురు.

ఈ దేవుని పూజింపక ఏపని మొదలు పెట్టినను అది చక్కగ కొనసాగదు. కనుక ఏపని ఆరంభించినను వినాయకుని మొట్టమొదట పూజింపవలెను. వినాయకుడు విఘ్నములకు రాజు. అందుచేత ఈదేవుని "విఘ్నేశ్వరుడు" అందురు.

చవితిపండుగ ప్రతి సంవత్సరము బాధ్రపద శుద్ధ చతుర్థినాడు వచ్చును. ఆ రోజున పిన్నలు, పెద్దలు అందఱు అభ్యంగస్నానము చేయుదురు. పిల్లలు జట్లుజట్లుగా కూరి పత్రి తెచ్చుటకు వెళ్లుదురు.

ఈ దేవుని రూపము చాల విచిత్రముగా ఉండును. ఏనుగు ముఖము - ఒంటిదంతము - పెద్దబొజ్జ – చేటలవంటి చెవులు - వీనికితోడు ఈ స్వామి గుజ్జువేలుపు. ఈయనకు ఎలుక వాహనము.

IEB Copyright © 2016

ఇట్టి రూపమును బంకమట్టితో చేయుదురు. ఈ మట్టివిగ్రహములనే అందఱు కొని తెచ్చుకొని పూజింతురు.

చవితినాడు మధ్యాహ్నము ఇరువది ఒక్క రకముల పత్రితో వినాయకుని పూజింతురు. పూజ ముగిసిన తరువాత పానకము, వడపప్పు, అటుకులు, కొబ్బరిముక్కలు అరటిపండ్లు, ఉండ్రాళ్లు స్వామివారికి నైవేద్యము పెట్టుదురు. అనంతరము పాటలు, పద్యములు పాడి, కథ చెప్పుకొని తోరణము కట్టుకొందురు. ఆ నాడు కథ చెప్పుకొన కుండ చంద్రుని చూడ్రాదు. చూచినవారికి నీలాపనిందలు కలుగును అందురు.

ఆ సాయంకాలము చాల బాలికలు క్రొత్త దుస్తులు ధరించి, ప్రతి గృహమునకు పోయి, స్వామివారి పూజా విగ్రహముల మీద అక్షతలు చల్లుదురు.

మఱునాడు ఉదయమున బెల్లముకాని, అరటిపండు కాని నైవేద్యము పెట్టి, స్వామివారి మట్టివిగ్రహమును, పత్రితో కలిపి తీసికొనిపోయి నదిలో కాని, చెఱువులోకాని కలుపుదురు. అంతటితో చవితిపండుగ పూర్తియగును.

[తెలుగు వాచకము - ఆరవ తరగతి]

IEB Copyright © 2016

## ప్రశ్నలు

4.1 ఈ క్రింది మాటలకు అర్థాలు ఇవ్వండి

4.1.1 చతుర్థి (2)

4.1.2 అభ్యంగస్నానము (2)

4.1.3 గుజ్జువేలుపు (2)

4.1.4 విగ్రహము (2)

4.1.5 అనంతరము (2)

4.2 ఈ ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

4.2.1 వినాయక చతుర్థి అనగా ఏమి? (2)

4.2.2 వినాయకుని ఎందుకు పూజింపవలెను? (2)

4.2.3 ప్రతి సంవత్సరము చవితిపండుగ ఎప్పుడు వచ్చును? (2)

4.2.4 వినాయకుని రూపము ఎట్లుండును? (2)

4.2.5 నీలాపనిందలు ఎవరికి కలుగును? (2)

**20 marks**

**Total: 100 marks**

IEB Copyright © 2016